తెలంగాణ సంస్కృతి బోనాల పండుగ


బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పోచారం

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లబాద్)

తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయం బోనాల పండుగని, ప్రజలంతా బోనాల పండుగను సంతోషంగా నిర్వహించుకుంటారని మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా గురువారం బాన్సువాడ పట్టణంలో ప్రభుత్వ మాత, శిశు కేంద్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ సొసైటీ చైర్మన్ లు కృష్ణారెడ్డి, శ్రీధర్, వైద్యులు వైద్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జులై 19, 2024 | www.navatelangana.com

పౌర సమాజ నిర్మాణమే జెవివి లక్ష్యం


మాట్లాడుతున్న రాష్ట్ర సహాధ్యక్షులు

నవతెలంగాణ-కామారెడ్డి

మెరుగైన పౌర సమాజ నిర్మాణమే జెవివి లక్ష్యమని జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ నాగరాజ్‌గౌడ్ అన్నారు. ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ నాగరాజ్ గౌడ్ ఉప్పునూతుల బెంగళూరులో జరిగిన ఐదవ జాతీయ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన జన విజ్ఞాన వేదిక అభినందన సభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సంస్థ జాతీయ స్థాయిలో అనేక రాష్ట్రాలలో పనిచేస్తుందన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కొరకు ప్రజలను ముఖ్యంగా యువతను, విద్యార్థులను అవగాహన కల్పిస్తూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. సమావేశంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు రామోజీ అశోక్, ప్రధాన కార్యదర్శి శాగ రాములు, కోశాధికారి తుమ్మ శ్రీనివాస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- ఆశాలకు పరీక్ష పెట్టే విధానం రద్దు చేయాలి
- పారితోషికానికి సంబంధం లేని పనులు చేయించొద్దు
- ఆశా కార్యకర్తల డిమాండ్
- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి

నవతెలంగాణ-విలేకరులబృందం

కనీస వేతనం రూ.18 వేలు కేటాయించి, ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని ఆశా వర్క ర్‌లు డిమాండ్ చేశారు. పారితోషికానికి సంబంధం లేని పనులు చేయించొద్దని ఇతరాత్ర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఆశాలకు పరీక్ష పెట్టే ఆలోచన విమరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇంటి ముట్టడి చేపట్టా రు. ఎమ్మెల్యేల ఇంటి వరకు ర్యాలీలు చేపట్టి బైటా యించి నినాదాలు చేశారు. అనంతరం డిమాం డ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. వైద్యారో గ్య శాఖ ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నా తగిన గుర్తింపు దక్కడం లేదన్నారు. చాలీచాలని జీతంతో ఆశాలు అనేక కష్టాలు పడుతున్నారని, పనిభారం తగ్గించి పెరిగిన రేట్లకు అనుగుణంగా వేతనాలు పెంచాల న్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు ఉద్యమిస్తామన్నారు

సమస్యలు పరిష్కరించకుంటే 22న కలెక్టరేట్ ముట్టడి

కంఠేశ్వర్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే జూలై 22వ తారీఖున కలెక్టరేట్ ముట్టడి నిర్వ హిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జ హాన్ స్పష్టంచేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరి ష్కరిం చాలని డిమాండ్ చేస్తూ నగరంలోని గాంధీ చౌక్ నుంచి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారా యణ ఇంటి వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేటప్టారు. ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఆశాలు హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, జీతాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. కనీస వేతనం అమలు చేసే విధంగా తాను అసెంబ్లీ సమావేశాలలో మీ సమస్యల పట్ల లేవనెత్తుతాను అని హామీ ఇచ్చారు. అనంతరం సిఐటి యు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందు పర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకను గుణం గా పారితోషికాలను రూ.18,000 లకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిసిజి సర్వే, వ్యాక్సినేషన్కు పనికి తగ్గ పారితోషికం నిర్ణయించాలి. ఒకవేళ నిర్ణయించకపోతే ఈ పనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



నిజామాబాద్‌లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ ఇంటి ఎదుట నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశాలు


కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటి ఎదుట బైటాయించి నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశాలు

మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు అమలు చేయాలి

కామారెడ్డి : తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఆయా ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కామారెడ్డి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆశాలకు నష్టం కలిగించే పరీక్షలు పెట్టె నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణ ఉపసంహరించుకోవాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. 2022, 2023, 2024 సంవత్సరం లేప్రసి సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా గౌరవాధ్యక్షురాలు మంజుల, నాయకురాలు ఇందిరా, రాజశ్రీ, శ్యామల, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ(నసురుల్లాబాద్) : సీఐటీయూ ఆధ్వర్యంలో బాన్సువాడ డివిజన్ పరిధిలో ఉన్న ఆశాలు అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 18 వేల వేతనం అమలు చేసి ఒకటో తేదీనా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలు ఎమ్మెల్యే ఇంటి ముందు రావడంతో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశ కార్యకర్తలను సిఐటియు నాయకులను ఆహ్వానించి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్తానని పోచారం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నన్నే సాబ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు వచ్చాక జీతాలు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆశా కార్యకర్తలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారని. అర్హులైన వారి సర్వీసులు క్రమబద్ధీకరిం చాలని, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆసియా, భాగ్యలక్ష్మి, విజయ, వాణి, భూలక్ష్మి, రాణి, లక్ష్మి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ బాల్కొం డ నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన ఆశా కార్యకర్తలు గురువారం వేల్పూర్ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే అందు బాటులో లేకపోవడంతో ఆయన పీఏ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

నిజామాబాద్‌రూరల్ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షు లు రమేష్ బాబు డిమాండ్ చేశారు. నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు భూపతి రెడ్డి కార్యాలయం వద్ద ఆశ వర్కర్ల ధర్నా నిర్వహించి శాసనసభ్యులు భూపతి రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా గత సెప్టెంబర్ నెలలో 15 రోజులపాటు సమ్మె చేసిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిందని, కానీ వాటి అమలుపట్ల చిత్తశుద్ధిగా వివరించలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం 18000 రూపాయలు ఫిక్స్ గా నిర్ణ యించేసి నెల 5వ తేదీ లోపు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన ఆశా వర్కర్లను ఏఎ న్ఎంలుగా ప్రమోషన్స్ సౌకర్యాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వర్కర్ల యూని యన్ నాయకులు సురేఖ, రమ, పద్మ, లక్ష్మి, లావ ణ్య తదితరులతో పాటు రూరల్ నియోజకవర్గం ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆర్మూర్ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఎదుట ఆశాలు ధర్నా చేపట్టి ఎమ్మెల్యే పీఏకు డిమా ండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. వీరికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఆశాల డిమాండ్‌లు పరిష్కారం కానీ ఎడల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, సలీమా భాగ్య వనిత జ్యోతి అనిత సప్న సరోజ లాస్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఎల్లారెడ్డి : గత దశాబ్ద కాలంగా ఆశా వర్కర్లు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు ఆశాలు వినతిపత్రం అందజేశారు.కనీస వేతనం రూ.18 వేలు, ఫిక్స్ జాబ్ చార్ట్ రూపొందించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లను అం దించాలని, తమతో చేయిస్తున్న అదనపు పనులకు తగిన అలవెన్సులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 20 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రికి, సంబంధిత శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

బోధన్ : సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందించారు.ఈ సంధర్బంగ ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18,000/-లు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల నాయకులు రాజేశ్వరి, లక్ష్మీ, సుజాత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : ఆశ వర్కర్ల 15రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిపెస్టోలో పొందు పర్చిన హామీలను తక్షణమే అమలు చెయ్యాలని కోరుతు గురువారం కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రం లొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు సి ఐ టి యు జిల్లా నాయకుడు సురేష్ గొండ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమన్ని చేపట్టారు. నాగమణి, లలిత, విజయ, సుమ, గంగామణి 8 మండలాలకు చెందిన ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జుక్కల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా


ఆర్మూర్‌లో..


ఎల్లారెడ్డి : క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి ఎమ్మెల్యేకు వినతి


నిజామాబాద్ రూరల్: ఎమ్మెల్యేకు వినతి ప్రతం అందజేత


బాన్సువాడ పోచారం ఇంటికి ర్యాలీ చేపట్టిన ఆశాలు


బోధన్‌లో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు


కామారెడ్డి: కేంద్ర జల శక్తి అధికారులను సన్మానించిన కలెక్టర్


లింగంపేట్: నాగన్నగారి బావిని సందర్శించిన కేంద్ర బృందం

భూగర్భ జలాల పెంపు చర్యలు భేష్

- కేంద్ర జల శక్తి అధికారుల కితాబు
- జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో పర్యటన

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో వర్షం నీరు సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అధికార యంత్రాంగం తీసు కుంటున్న చర్యలు బాగున్నాయనికేంద్ర జలశక్తి అధికారి, కేంద్ర విద్యుత్ శాఖ డిప్యుటీ సెక్రెటరీ బెంజిమెన్, కరుణాకరన్ తెలిపారు. జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంతో పాటు ఇతర నిధు లతో జిల్లాలో వాన నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపకానికి జిల్లా వ్యాప్తంగా తీసుకున్న చర్యలు బాగున్నాయని, వీటి వలన జిల్లాలో నీటి వనరుల లభ్యత పెరుగుతోందని, ఆయా పనులలో మహిళల భాగస్వామ్యం బాగుందని కితాబు ఇచ్చారు. కేంద్ర జల శక్తి అధికారులు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను గురువారం కలిసి జిల్లాలో గత 5 రోజులుగా జిల్లాలోని సదాశివ నగర్, మాచా రెడ్డి, భిక్కనూర్, దోమకొండ, లింగంపేట్, నిజాంసాగర్ మండలాల్లో పర్య టించి చెరువు లలో పూడికతీత, ఈత ప్లాంటేషన్, మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్, మ్యాజిక్ సోక్ పిట్, కమ్యూనిటీ మ్యాజిక్ సోక్ ఫిట్, మునగ, డ్రాగన్ ఫ్రూట్ ప్లాంటేషన్, నర్సరీ, ఫామ్ పాం డ్, ఫిష్ ఫాండ్, నాగన్న బావి, నిజాంసాగర్ డ్యాంలను పరిశీలించినట్టు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిస్ సాంగ్వన్ మాట్లాడు తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జల సంరక్షణకు జిల్లా అధికార యంత్రాంగం విశేషంగా కృషి చేస్తూ సంబంధిత అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వాళ్ళలో కేంద్ర జల శక్తి అధికారి, కేంద్ర గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ జూనియర్ సైంటిస్ట్ అథర్వ శ్రీకృష్ణ పవార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి చందర్ నాయక్ ఉన్నారు.

నాగన్నగారి బావిని సందర్శించిన కేంద్ర బృందం

లింగంపేట్ : కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం కేంద్రంలోని అతి పురాతనమైన నాగన్న గారి దిగుడుబావిని గురువారం కేంద్ర బృందం సభ్యులు కేంద్ర విద్యుత్ శాఖ డిప్యూటీ సెక్రెటరీ బెజుమెన్ కర్నాకర్, కేంద్ర భూగర్భ జలాల జూనియర్ సైంటిస్ట్ ఏఎస్ పవర్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు బావిలోకి దిగి భావి పరిసరాలను, బావి కట్టడాన్ని చూసి ముగ్ధులయ్యారు. బావి ఎంత విస్తీర్ణం కలిగి ఉందని, గతంలో భావికి ఎలాంటి ఆధునీకరణ, పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బావి అభివృద్ధికి కేంద్రం నుంచి సహాయం అందే విధంగా చూస్తామని, ప్రస్తుతం ఉపాధి హామీలో భావి పునర్నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం భావి వద్ద మొక్కలు నాటినారు. మెట్ల బాయి పర్యటక కేంద్రంగా చేయడానికి స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. పురాతన కట్టడాలకు పూర్వవైభవ రావడం భావితరాలకు గుర్తుంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలాల అధికారి సతీష్ యాదవ్, అదనపు డిఆర్‌డిఓ వామన్‌రావు, జిల్లా ప్రోగ్రాం అధికారి వినోద్, ఎంపీడీవో నరేష్, ఏపిఎం శ్రీనివాస్, కార్యదర్శి శ్రావణ్ కుమార్ , ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలను పెంచాలి..

నిజాంసాగర్ : మండల కేంద్రంలోని నిజాంసాగర్ ప్రాజెక్టును మినిస్టర్ ఆఫ్ పవర్ డిప్యూటీ సెక్రటరీ కరుణాకరన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూగర్భ జలాలను పెంచే విధంగా జిల్లా మొత్తం మూడు రోజులు పర్యటించినట్టు తెలిపారు. తాజాగా నిజాంసాగర్ ప్రాజెక్టుని పరిశీలించినట్టు తెలిపారు. భూగర్భ జలాలను పెంచేందుకు వ్యవసాయ క్షేత్రం వద్ద ఫామ్ పాండ్ నిర్మాణం గురించి ఉపాధి హామీ పనుల ద్వారా చేపట్టిన పనులను జిల్లా మొత్తం పరిశీలించినట్టు ఆయన తెలిపారు. దానితోపాటు చెరువులలో ఉండే పూడికను తీసి ఎక్కువగా నీటిని స్టోరేజ్ అయ్యేవిధంగా ఉపాధి హామీ పనులను జిల్లా మొత్తంగా పలు మండలాలలో పరిశీలించినట్టు తెలిపారు. అనంతరం నిజం సాగర్ ప్రాజెక్ట్ గురించి నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సోలమాన్ ప్రాజెక్టు పూర్తి వివరాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ అధికారి కృష్ణ, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివ, మండల అభివృద్ధి అధికారి గంగాధర్, ఏపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా రైతు రుణమాఫీ

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముచ్చటించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఏకకాలంలో రుణమాఫీ పట్ల రైతుల హర్షం
- పలు చోట్ల సంబరాలు చేపట్టిన నాయకులు, రైతులు


వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అధికారులు, ఎమ్మెల్యేలు,తదితరులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/బోధన్/కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన రైతు రుణమాఫీ-2024 కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభ మైంది. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుండి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం రైతులతో భేటీ అయ్యారు.

ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీలో గల రైతు వేదిక నుండి స్థానిక శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మా శరత్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సంకేత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయడం పట్ల రైతు లు హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, పరస్పరం మిఠాయిలు తిని పించుకుని సంబరాలు జరుపుకున్నారు. వీడియో కాన్ఫ రెన్స్ సందర్భంగా బోధన్ మండలానికి చెందిన యువ రైతు రవి మాట్లాడుతూ, రూ. 2 లక్షల రుణమాఫీ అమ లులోకి తెచ్చి రైతాంగానికి ఎనలేని భరోసా అందించా రని ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రుణ మాఫీతో రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వానికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాల నుండి రైతును నిలబెట్టే నాయకు డు రాష్ట్రంలో లేకుండాపోయారని, రేవంత్ రెడ్డి ప్రభు త్వం తోడ్పాటుతో సాగు రంగంపై గట్టి నమ్మకం ఏర్ప డిందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పంది స్తూ, రుణమాఫీ ద్వారా రైతుల ఖాతాలలో రూ. 31 వేల కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. మొదటగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం ద్వారా గురువారం ఒక్క రోజే రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6098 కోట్ల రూపాయ ల నిధులను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేశా మని వివరించారు. ఇందులో భాగంగానే నిజామా బాద్ జిల్లా లో రూ.226 కోట్లు రుణమాఫీ కింద రైతుల అకౌంట్ల లో పడ్డాయని సీఎం తెలిపారు. గత పాలకుల కారణం గా రాష్ట్రం 7లక్షల కోట్ల రూపాయల అప్పులలో కూరు కు పోయి, ప్రతీ నెల రూ. 7 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తోందని అన్నారు. అయినప్పటికీ, రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ హామీని అమలు చేస్తున్నా మని అన్నారు. అన్నదాతకు మేలు చేకూర్చే అవకాశం లభించ డం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, 16 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో ఇదెంతో సుది న మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకింత భావో ద్వే గానికి లోనయ్యారు. ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్రం యావ త్తు దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతును రాజు చేయ డమే తమ ప్రభుత్వ సంకల్పం అని సీఎం స్పష్టం చేశా రు. కార్యక్రమంలో రైతులు, సంబంధిత శాఖల అధికా రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


కామారెడ్డిలో హాజరైన షబ్బీర్‌అలీ, కలెక్టర్, అధికారులు

జిల్లాకు 225 కోట్ల రైతు రుణమాఫీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రుణమాఫీలో భాగంగా జిల్లాలో 41,479 మంది రైతులకు రుణమాఫీ కింద రూ.225 కోట్లు మాఫీ అయినట్టు జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. నిజామబాద్ జిల్లాలోని ఆర్మూర్ బాల్కొండ, నిజామాబాద్ రూరల్, నిజామబాద్ అర్బన్, బోధన్, బాన్సువాడ నియోజకవర్గంలలో 44,469 మంది రైతులు లక్ష రూపాయల లోపు రుణాలు పొందారని తెలిపారు. అంతేకాకుండా ఎవరై నా రైతులు తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు చెల్లింపు లు జరిగినయా లేదా అనే సమాచారాన్ని తెలుసుకొను టకు, వ్యవసాయ సంచాలకులకు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు రైతు ఆధార్ కార్డు నెంబర్ ని తెలపడంతో ఆ బ్యాంకు ఖాతాలో డబ్బులు చెల్లింపులు జరిగినాయా అనే అంశాన్ని వివరిస్తారని అన్నారు.

వర్షాలు కురియాలని దేవతలకు జలాభిషేకం



జలాభిషేకం నిర్వహిస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గన్నరం గ్రామంలో గురువారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు గోదావరి నది నుండి గంగనీళ్లు తీసుకువచ్చి గ్రామదేవతలకు జలాభిషేకం చేశారు. సమృద్ధిగా వర్షాలు కురియాలని పంటలు బాగా పండాలని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పల్ల రాజేశ్వర్, కుంట స్వామి, కోశాధికారి కుంట నవీన్, చినిగిల బాలయ్య, ఎర్ర గంగాధర్, ములుగు సాయిలు తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలంలోని దుకాణాల తొలగింపు



దుకాణాలు తొలగిస్తున్న అధికారులు

నవతెలంగాణ-బోధన్

నిబంధనలకు విరుద్ధంగా ఆర్టీసీకి చెందిన రహదారి పక్కన గల స్థలంలో అక్రమంగా ఏర్పాటుచేసిన దుకాణాలను గురువారం బోధన్ పోలీసులు తొలగించారు. డీఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ప్రధాన రహదారి పక్కన గల వాణిజ్య దుకాణాలను తొలగించారు. ఆర్‌టిసి డిపో ప్రహరీ గోడకు అనుకొని ఉన్న దుకాణాలను తొలగించాలని పలు మార్లు ఆర్టీసీ అధికారులు దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ దుకాణాల యజమానులు తొలగించక పోవడంతో పోలీస్ ల సహకారంతో ఆర్టీసీ అధికారులు దుకాణాలను తొలగించారు.

కుక్కల బెడద నివారించండి

- కమిషనర్‌కు సీపీఎం నాయకుల వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అదజేస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలో కుక్కల బెడద రోజురోజుకీ పెరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత అన్నారు. నగరంలో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు సుజాత మాట్లాడుతూ.. నగరంలో కుక్కల బెడద రోజురోజుకీ పెరుగుతుందని చిన్నపిల్లలు, పెద్ద వాళ్ళ పైన, బైకులపై వెళ్తున్న వాళ్లపైన దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాగే వీధుల్లో పిచ్చికుక్కల బెడద విపరీతంగా పెరిగింది రోడ్లపైన పశువులు ఎక్కడికక్కడ నిలిచి ఉండడం వల్ల వచ్చే పోయే ప్రజలకు అవి తోపులాడుకుంటూ ప్రజలపైకి రావటం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్లపై ప్లాస్టిక్ తిని పశువులు మరణిస్తున్నాయి కాబట్టి వాటిని గోశాలకు తరలించి వాటి ప్రాణాన్ని కాపాడాలని కోరారు. వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి ఎక్కడికక్కడ గుంతల్లో నీళ్లు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, నిలిచిన నీళ్ల వల్ల దోమలతో సీజనల్ వ్యాధులు ఎక్కువగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నగర నాయకులు కటారి రాములు, నలవాల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

అధ్యాకుల రిటైర్మెంట్ వయస్సు 65కు పెంచాలి

- టూటా అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య
- రిజిస్ట్రార్‌కు వినతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీ అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం 60 నుండి 65 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సు పెంచాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షులు డాక్టర్ ఎ. పున్నయ్య పేర్కొన్నారు. గురువారం తెలంగాణ యూనివర్సిటీ లో జరిగిన టూట ఎగ్జిక్యూటివ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం.పున్నయ్య హాజరై మాట్లాడారు. యూనివర్సిటీలో ఉన్న అధ్యాపక అధ్యాపకేతర ఖాళీలను వెంటనే రిక్రూట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్ద కాలంగా పాలకులు, ప్రభుత్వాలు విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నత విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు. కార్యక్రమానికి హాజరైన టూట ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ రివైజ్డ్ పేరివిజన్ కమిటీ -2016 ప్రకారం అధ్యాపకులకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు.యూనివర్సిటీ లో పనిచేసే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ తీర్మానాలను తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరి ద్వారా ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు పంపారు. కార్యక్రమంలో టూటా ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, కార్యదర్శులు డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నీలిమ, కోశాధికారి డాక్టర్ ఈ నాగరాజ్, ఈసీ మెంబర్లు డాక్టర్ ప్రసన్న రాణి డాక్టర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నవతెలంగాణ-వర్ని

అంగన్వాడీ టీచ్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని బోధన్ డివిజన్ అధ్యక్షురాలు మంగ అన్నారు. అంగన్వాడీ సెంటర్‌లలో పిల్లలకు తల్లిగా, టీచర్‌గా ఉంటూ విద్యను అందిస్తున్నామని, పిల్లలు పౌష్టికంగా ఎదగడానికి ప్రభుత్వం ఇచ్చే బాలామృతం, కోడిగుడ్లు ఇస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు కూడా పాలు గుడ్లు వారి ఇండ్లకు వెళ్లి ఇస్తున్నామని, పిల్లలు, వారి తల్లులు ఆరోగ్యంగా ఉండడానికి అంగన్వాడి టీచర్లుగా మా బాధ్యతను నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇదే కాకుండ ప్రభుత్వం ఎన్నికలు పెడితే ఎన్నికల పనులు చేస్తున్నామని, అధికారులు ప్రభుత్వానికి సంబంధించిన ఇతర పనులను తమకే అప్పచెప్పడంతో అంగన్వాడి టీచర్లపై పని ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. తమ పని గురించి అధికారులు పట్టించుకోకపోగా పనికి తగిన వేతనాలు ఇవ్వటం లేదని, పని భారం పెరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయటం లేదని, పెన్షన్లు లేవని, ఉద్యోగ భద్రత లేదని, ప్రభుత్వాలు మారుతున్నా మా బతుకులు మాత్రం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో గర్భిణీ, బాలింతలకు, చిన్నారులకు తమ వంతు పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాలు మాత్రం హామీలు ఇచ్చి అమలు చేయటంలో విఫలం అవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తాము చేస్తున్న పనిని గుర్తించి హామీలు అమలు చెయ్యాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల సమస్యలపై ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. తమ హామీలు అమలు చేయకుంటే ఉద్యమ బాట పట్టుతామని అన్నారు

జ్ఞానోదయ పాఠశాలలో డెంటల్ క్యాంప్

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో గల జ్ఞానోదయం హైస్కూల్ లో డాక్టర్ శ్రీను నాయక్ డెంటల్ హాస్పిటల్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డెంటల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. 500 మంది విద్యార్థులకు ఉచిత డెంటల్ పరీక్షలు నిర్వహించి కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కావేరీ, పాఠశాల కరస్పాండెంట్ దేవశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల కండ్లల్లో ఆనందం



డిచ్‌పల్లి: మండలం లోని రాంపూర్ డిలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు



బాల్కొండలో..



కమ్మర్‌పల్లిలో..



ముప్కాల్‌లో..

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లక్షరూపాయల రుణమాఫీ గురువారం ప్రారంభించడంతో కాంగ్రెస్‌నాయకులు, రైతులు సంబరాలు చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లాలో రైతువేదికలవద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. టపాసులు పేల్చి సంబురాలు నిర్వహించారు.

- రైతు వేదికల్లో రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-విలేకరులు

డిచ్‌పల్లి: 2లక్షల ఏకకాల రుణమాఫీని ప్రారంభించడంతో డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ (డి) గ్రామంలోని రైతు వేదికలో సహకార సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్ ఆధ్వర్యంలో రైతులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటప్రకారం రెండు లక్షల రూపాయల మాఫీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి మాట నిలుపుకుంటుందన్నారు. అనంతరం టపాసులు కాల్చి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, సితఓ నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసని శ్రీనివాస్, శ్యాం సన్, డైరెక్టర్ రాజేశ్వర్,దర్మగౌడ్, మాజీ సర్పంచ్లు తిరుపతి,అశాన్న, కాంగ్రెస్ మండల కార్యదర్శి లచ్చమొల్ల దత్తాద్రి, మోతె రాజు, డైరెక్టర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్యా రేఖ పాల్గొన్నారు.

రెంజల్: మండలంలోని బాగేపల్లి గ్రామంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఆగంటి సురేందర్ గౌడ్, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి మొదటి విడతగా నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా రైతు రుణమాఫీ చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాయ గౌడ్, ఆటో సాయిలు, గోపాల్, రైతులు, యువత పాల్గొన్నారు.

మోర్తాడ్: జాతీయ రహదారి 63 బస్టాండ్ సమీపంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగా రైతులకు రుణమాఫీని అమలు చేస్తుందని, మొదటి విడతగా లక్ష రూపాయల రుణాలను మాఫీ చేస్తుందని అన్నారు. అనంతరం జాతీయ రహదారి నుండి రైతు వేదిక వద్దకు ర్యాలీగా వెళ్లి రైతు సమావేశాన్ని నిర్వహించారు. మొదటి దశలో 7600 మంది రైతులకు రుణమాఫీని అమలు చేస్తుందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతూ రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు, అశోక్, గోపి, మహిపాల్, సతీష్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము రైతన్న ఖాతాలో జమచేసిన రోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణం లోని లో పెర్కిట్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ తీస్తూ సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వం 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్మూర్ వచ్చినప్పుడు అంబేద్కర్ చౌరస్తాలో సిద్దులగుట సాక్షిగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన విధంగానే రైతుల ఖాతాలో డబ్బులు వేశారన్నారు. కార్యక్రమంలో ఏడిఏ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస, మున్సిపల్ వైస్ చైర్మన్ షైక్ మున్నా , మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, మాజీ డిసిసిబి డైరెక్టర్ పత్తిపురు శ్రావణ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి, జాంబీ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గోర్త దేవేందర్, మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ లింగా గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

మోపాల్: మండల కేంద్రంలోని రైతు వేదికవద్ద జిల్లా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్పగారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి, బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోహన్, లింగన్న, జలంధర్‌రెడ్డి, అమరాబాద్ రవి, సాయికుమార్, గుడి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

ముప్కాల్: రైతు రుణమాఫీ రూ.లక్ష రూపాయలలోపు నేరుగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముప్కాల్ రైతు వేదిక ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలీకాన్ఫరెన్స్‌ను తిలకించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, జైడి రవి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్ రెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్, ఏలేటి విజయ్, మల్లారెడ్డి, వేంపల్లి సొసైటీ చైర్మన్ జక్క రాజేశ్వర్, ఏట్టెం మహేష్, జక్క గంగాధర్, రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంఏవో రాజ్ కుమార్, ఏఈవోలు పాల్గొన్నారు..

మాక్లూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణమాఫి సంబురాలు రైతులు గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు బైక్ లపై ర్యాలీగా రైతు వేదికకు చేరుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. గత పది సంవత్సరాలుగా ఎదురు చూసిన రైతులకు పంట రుణమాఫి ఒకే సారి రూ. లక్ష మాపి కావడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బుర్రోల్ల అశోక్, మండల వ్యవసాయాధికారి పద్మ తహశీల్దార్ షబ్బీర్, సింగిల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన రుణమాఫీ హామీని నెరవేర్చడంతో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, వెంకటేష్ గౌడ్, సంజీవ్ గౌడ్, యూనుస్, విక్కీ, కుందారం శ్రీనివాస్, పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉంటారని, వ్యవసాయం పండగ అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ. రెండు లక్షల రుణమాఫీని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఆగస్టు 15 లోపు అర్హులైన రైతులందరికీ 2 లక్షల రుణమాఫి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలెపు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడేగల ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మోర్తాడ్‌లో..



మోపాల్‌లో..

ఉత్తీర్ణత శాతం పెంచేలా పని చేయాలి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ - బోధన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సీ పరీక్ష ఫలితాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం అప్నా ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయులతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేయకుండా విద్యాబోధన చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులకు అందించాలని కోరారు. అలాగే పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాలల హెచ్ఎంలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. వాటిని సంబంధిత శాఖ అధికారులతో సూచించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎస్ఎస్సి ఫలితాలపై ఆయా ప్రధానోపాధ్యాయులతో ఆయన వివరాలు కోరారు. తట్టికోట పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 64శాతం మాత్రమే రావడంపై హెచ్ఎం కిషోర్‌ను మందలించారు. అలాగే ఆయా పాఠశాలల్లో వచ్చిన ఎస్ఎస్సి ఫలితాలపై ఎమ్మెల్యే సంతృప్తి చెందారు. అలాగే కేజీబీవీ పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత వచ్చిందని ప్రత్యేక అధికారి హిమబిందు చెప్పడంతో ఎమ్మెల్యే ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలు మనకు నమ్ముకుని వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. లేనియెడల ఎవరిని ఉపేక్షించబోనని హెచ్చరించారు. తాను తప్పు చేయనని, చేయబోనని సున్నితంగా హెచ్చరించారు. సమావేశంలో ఎంఈఓ నాగనాథ్, ఆర్డిఓ అంబదాస్ రాజేశ్వర్, నోడల్ అధికారి నాగయ్య ఉపాధ్యాయ సంఘ నాయకులు ఇల్తెపు శంకర్, బాలచంద్రం, పిఆర్ఇవ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు విద్య బోధనపై శిక్షణ

నవతెలాంగాణ-వర్ని

అంగన్వాడీ సెంటర్ లలో త్వరలో 3 సం, రాల పిల్లలకు విద్య బోధన చెప్పే అవకాశం ప్రభుత్వం కలిపిస్తుంది. అంగన్వాడీ సెంటర్లు పిల్లలకు పునాది దశలో ఉంటాయని బోధన్ సిడిపిఓ జానకి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జనరల్ పంక్షన్ హల్‌లో ఉమ్మడి మండలాల అంగన్వాడీ టీచర్లకు 3 సంవత్సరాల పిల్లలకు విద్య బోదనపై శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్ వైజరు ఆసియా మాట్లాడుతూ.. పిల్లలకు ఆరోగ్య కరమైన భోజనంతో పాటు, కేజీ పీజీ విద్యను అందిస్తే తొలి దశ నుంచి వారి ఎదుగుదల ఉంటుందని అన్నారు. మెదడుకు మేత పెట్టె కొన్ని సూచనలు ఆమె తెలిపారు. పిల్లలకు విద్యాబోధన చేసే పాఠ్య పుస్తకాలు అందిస్తున్నారన్నారు. పిల్లలకు అంగన్వాడీ సెంటర్‌లో పౌష్టకాహారం అందిస్తారని, వాటిని పిల్లల ఇండ్లకు పంపించడంతోపాటు అంగన్వాడి సెంటర్లో కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్లో టీచర్లు పిల్లలకు విద్యను బోధించే విధానంపై శిక్షణను ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వనజ, మనీ, మమత, బోధన్ డివిజన్ అధ్యక్షురాలు మంగ పలు గ్రామాల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్ మరణం ఉద్యమాలకు తీరని లోటు



నిజామాబాద్‌సిటీ : నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జాతీయ నాయకులు, కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మరణం తీరని లోటని పలువురు నాయకులు అన్నారు. పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ భవన్, కోటగల్లీలో రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ నిన్న ఖమ్మం పట్టణంలో రైలు ప్రమాదంలో మరణించడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. రాయల చంద్రశేఖర్ సోదరులు నలుగురూ విప్లవోద్యమానికి తమ జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. కామ్రేడ్ చంద్రశేఖర్ అనేక సంవత్సరాలు అజ్ఞాతదళ జీవితం గడిపారున్నారు. అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా, సంయుక్త కిసాన్ మోర్చా సభ్యుడుగా రైతాంగ పోరాటాల్లో, ఇటీవల కాలంలో జరిగిన దేశవ్యాప్త రైతు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విప్లవోద్యమ నిర్మాణంకోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సీహెచ్ సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు డి.కిషన్, మురళి, పౌరహక్కుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆల్గోట్ రవీందర్, పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, ఐఎఫ్‌టీయు జిల్లా నాయకుడు విటల్, పీఓడబ్ల్యు నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్: రాయల చంద్రశేఖర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు అన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బి.దేవారం మాట్లాడుతూ.. రాయల చంద్రశేఖర్ ప్రజా, రైతాంగ పోరాటాల్లో 50 సంవత్సరాలు అలుపెరుగని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు మచ్చర్ల రాజన్న, పద్మ, ఆకుల గంగన్న , తలారి గంగాధర్, అమినాపూర్ రమేష్, పార్టీ నాయకులు నజీర్, తూర్పాటి శ్రీనివాస్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: కామ్రేడ్ సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా అమరుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు సారా సురేష్ మాట్లాడుతూ.. దాదాపు విద్యార్థిదశ నుంచి జాతీయస్థాయికి ఎదిగిన నాయకుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి బి.అశోక్, మోర్తాడ్, ఏరుగట్ల మండలాల కార్యదర్శి జి.కిషన్, పార్టీ నాయకులు వి.అశోక్, ఎస్. లక్ష్మక్క, రాజ గౌడు, పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గాంధారి

హైదరాబాద్‌లో ఈ నెల 26-28వ తేదీ మధ్య జరగనున్నఫోటో ఫోటోగ్రఫీ ఎక్స్ పో ఎగ్జిబిషన్ పోస్టర్‌ను గాంధారి మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో అసోసి యేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. హైదరాబాద్ జరిగే ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ ను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల అసోసియేషన్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, క్యాషియర్. సంతోష్, సెక్రెటరీ. శేఖర్, ప్రభు, సురేష్, అను తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

మత సామరస్యానికి ప్రతీకగా పీర్ల పండగ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ డిజైన్ పరిధిలోని నసురుల్లాబాద్ బీర్కూర్ బాన్సువాడ మండలాల్లోని వివిధ గ్రామాల్లో గురువారం కుల మతాలకు అతీతంగా పీర్ల పండుగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఖాసిం దులహా, బిబి ఫాతిమా పీర్లను గ్రామంలో ఊరేగిస్తూ ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లింలు సోదర భావంతో నిర్వహించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా శాంతియుత వాతావరణం లో పీర్ల పండుగ నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందని బాన్సువాడ డిఎస్పి సత్యనారాయణ, సీఐ రూరల్ సత్యనారాయణ ఎస్సైలు తెలిపారు.



రుణమాఫీ.. బీఆర్ఎస్‌కు చెంపపెట్టు

- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- చెప్పిందే చేస్తం.. చేసేదే చెప్తాం
- ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు
- రుణమాఫీ పట్ల పలు చోట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-మద్నూర్/పిట్లం/కామారెడ్డి/రామారెడ్డి

రైతు రుణమాఫీ.. బీఆర్ఎస్ పార్టీకి, నాయకులకు చెంపపెట్టు లాంటి దని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతిఅని, రైతుల సంక్షేమం కోసం చెప్పింది చేస్తదని, చేసేదే చెప్తదని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. రైతురుణమాఫీ సంబరాల్లో భాగంగా డోంగ్లి మండలంలో గల లింబూర్ గ్రామంతో పాటు పిట్లం మండలంలోని తిమ్మానగర్‌లో రైతు వేదిక వద్ద ఆయన హాజరైయ్యారు. ఎవరికైనా రుణమాఫీ కాకుండా ఏదైనా లోపాలు ఏర్పడితే అలాంటి రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీఇచ్చారు.ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ ఇరు మండలాల్లో కలిసి లక్ష లోపు రుణమాఫీ పొందిన రైతుల సంఖ్య 3699 మంది ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమలో డోంగ్లి తహసీల్దార్ రేణుక చౌహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బసవరాజ్ పటేల్, డోంగ్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ శివాజీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సంబరాలు

మద్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు గురువారం నిర్వహించారు. అంతకుముందు పలువురు నాయకులు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిచ్కుంద ఏడీఏ లక్ష్మిప్రసన్నతో పాటు, వ్యవసాయ అధికారులు, రైతులు , నాయకులు పాల్గొన్నారు. కాగా ఒక వైపు రుణమాఫీతో రైతులు సంబరాలు చేసుకుంటుండగా.. మరో వైపు భారీ వర్షం కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.



డోంగ్లి మండలం లింబూర్‌లో ఎడ్లబండి మీద వస్తున్న ఎమ్మెల్యే లక్ష్మికాంత్‌రావు..



వ్యవసాయక్షేత్రంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కామారెడ్డి : రైతురుణ మాఫీ సందర్భంగా మాచారెడ్డి ఎక్స్ రోడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, షబ్బీర్ అలీకి పంట పొలాల్లో రైతుల పొలాల్లో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ఆయనకు కృతజ్ఞత భావంగా రైతులు గురువారం తమ పంట పొలాల్లో పాలాభిషేకం చేయడం అభినందనీ యమన్నారు. రైతులకు సేవ చేసే నాయకులను ఎప్పుడు మర్చిపోరని సందర్భంగా మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బన్సీ నాయక్, భూక్యా శంకర్ నాయక్, మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు, గ్రామ కార్యదర్శి ప్రకాష్ నాయక్, శంకర్ నాయక్, రావినాయక్, గణేష్ పంతులు, నరేష్, అలీఖాన్, రాజమౌళి గుప్తా, రాజు నాయక్, వెంకట్ గౌడ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాలతో పాటు జుక్కల్ మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద రైతులు మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల పైన ఉన్న ప్రేమ ఆమోఘమని అన్నారు. హంగర్గలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

సంబరాల్లో వివాదం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రైతు వేదికలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. రైతు వేదికలో స్క్రీన్ పైన రాష్ట్ర ముఖ్యమంత్రి తదితరులు ప్రసంగించే ప్రసంగాన్ని వీక్షించడానికి వీలుగా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. మండలం ఎల్లారెడ్డి తోపాటు కామారెడ్డి నియోజకవర్గం ఉండడంతో రైతు వేదికలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఫోటో ఏర్పాటు చేయలేదని సభలో కొద్దిసేపు వివాదం ఏర్పడింది. అనంతరం ఒకరికొకరు మాట్లాడుకొని వివాదాన్ని సద్దుమనిగించారు. మండలంలో 1101 మందికి రుణమాఫీ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

సోషల్ మీడియా ద్వారా తప్పిపోయిన బాలుడి ఆచూకీ గుర్తింపు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)



చంద్రకాంత్

బాన్సువాడ పట్టణంలోని బీసీ హాస్టల్ వద్ద ఓ బాలుడు ఏడుస్తూ కనిపించడంతో చుట్టుపక్కల వారు బాలుడు వివరాలు చెప్పకపోవడంతో ఆ కాలనీవాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బాన్సువాడ సీఐ టౌన్ కృష్ణ వివిధ సోషల్ మీడియా గ్రూపులో పోస్ట్ చేయడంతో బాలుని తల్లిదండ్రులు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాలుని గుర్తించారు. బాన్సువాడ టౌన్ సిఐ కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం తప్పిపోయిన బాలుని పేరు దేవసోత్ చంద్రకాంత్(2). తండ్రి సతీష్ సతీష్. తల్లి రేణుక , పిట్లం మండలం గ్రామం తిమ్మా నగర్ గ్రామానికి చెందిన వీరు అవసర నిమిత్తం బాన్సువాడలో ఉన్న అక్క ఇంటికి ఇంటికి వచ్చారు. రేణుక తన బాబుని వారి కుటుంబ సభ్యుల వద్ద ఉంచి షాపింగ్ కోసం బాన్సువాడ పట్టణంలోకి వెళ్ళింది. తల్లిదండ్రులు లేకపోవడంతో బాలుడు ఏడుస్తూ బయటకు వెళ్ళిపోయాడు. సతీష్, రేణుక ఇంటికి రాగానే బాలుడు కనిపించకపోవడంతో చుట్టుపక్క వెతికినా కనిపించలేదు. అప్పటికే వాట్సాప్ గ్రూపులో తప్పిపోయిన బాలుడు వివరాలు ఫోటో ప్రేచరితం కావడంతో వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి వివరాలను వెల్లడించడంతో పూర్తి సమాచారం తెలుసుకొని తల్లిదండ్రులకు బాలుని అప్పగించారు. సీఐ కృష్ణకు బాలుని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చేయూత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన ప్రవీణ్ మరణించగా అతని అవయవ దానం చేసిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాదిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి భవిష్యత్తులో ఆసరాగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేత

నవతెలంగాణ - జుక్కల్

పోగొట్టుకున్న ఫోన్‌ను ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడికి గురువారం జుక్కల్ ఎస్ఐ సత్యనారయణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగల్‌గావ్ గ్రామానికి చెందిన వడ్డే సాయులు తన ఫోన్ పోయినట్టు పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. స్మార్ట్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.

రుణమాఫీ నిధులపై 'సైబర్ నేరగాళ్ల కన్ను'

అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-నిజాంసాగర్

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ కార్యక్రమాన్ని కొందరు సైబర్ నేరగాళ్లు అలుసుగా తీసుకొని డబ్బులు కొట్టేసి ప్రమాదం ఉందని నిజాంసాగర్ ఎస్సై సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని ప్రజలందరూ రుణమాఫీ సంబంధిత సమాచారం కొరకు దగ్గర్లో ఉన్న సొసైటీలో గాని, అగ్రికల్చర్ కార్యాలయం నందు సమాచారం తీసుకోవాలి అని ఆయన తెలిపారు. రుణమాఫీ పేరుతో వచ్చినటువంటి లింకులపై క్లిక్ చేయొద్దని, ఓటీపీ గానీ వ్యక్తిగత సమాచారం గాని ఫోన్లో ఎవరికి చెప్పొద్దని ఆయన తెలిపారు. ఏదైనా నేరానికి గురి అయితే వెంటనే ఆలస్యం చేయ్యకుండా 1930 కి కాల్ చేసి చెప్పాలని సూచించారు.

అమ్మ మాట.. అంగన్వాడీ బాట

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని సావర్‌గావ్ తాండలోని సెంటర్‌లో కేంద్రం టీచర్ బుజ్జి బాయి అధ్వర్యంలో సిడిపీవో ఆదేశాలనుసారం అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళ సంఘాల సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. రెండున్నర సంవత్సరాలు పూర్తీ చేసుకున్న పిల్లలను గుర్తించి వారి ఇండ్లకు వెళ్లి పేరెంట్స్‌తో మాట్లాడాలని, ఫ్రీ స్కూల్ సేవలబస్ గురించి తాము తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ టీచర్ బుజ్జిబాయి, సెక్రటరి రవికూమార్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర బదిలీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా బదిలీపై గాంధీమెడికల్ కాలేజీకి వెళ్లారు. 9 సంవత్సరాలుగా నిజామాబాద్ మెడికల్ కళాశాలలో సేవలందించి ప్రస్తుతం గాంధీ మెడికల్ కళాశాలకు బదిలీ అయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ తో పాటుగా మరో 8 మంది ప్రొఫెసర్లు కూడా బదిలీపై పలు కళాశాలలకు బదిలీ అయ్యారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-లింగంపేట్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగలి బాలకిషన్ అమ్మమ్మ ఇటీవల మరణించగా.. వారి కుటుంబాన్ని గురువారం లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ టౌన్ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు, రాజు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు రామ గౌడ్, సాయికుమార్, భాస్కర్ గౌడ్, బైరయ్య, సంగయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన కొరకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిజంసాగర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో హవర్‌లీ బేసెడ్‌లో ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఎంఎ ఇంగ్లీష్. బి.ఈడి, మ్యాథ్స్ సబ్జెక్ట్ ఎం.ఎస్‌సి, బి.ఈడి బోధించుటకు తగిన అర్హతలు కలిగిన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల సభ్యులు ఆదర్శ పాఠశాలలో 19 జూలై నుండి 22 జూలై సాయంత్రం 4 గంటల వరకు ఆఫ్‌లైన్లో పాఠశాల యందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందుకు వేతనం రూ.18200 వరకు వస్తుందని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు ఆదర్శ పాఠశాలలో సంప్రదించాలని ఆమె సూచించారు.

బైక్ చోరీ కేసు నమోదు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని 44వ జాతీయ రహదారిపై స్థానిక టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనం చోరీ జరిగిన ఘటన బుధవారం చేటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన యాదగిరి నిజామాబాద్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం నాడు టోల్ ప్లాజా వద్ద ద్విచక్ర వాహనాన్ని పెట్టి విధులకు వెళ్లి రాత్రి తిరిగి వచ్చేసరికి ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని దుండగులు దొంగలించారు. చుట్టుపక్కల వెతికినా ద్విచక్ర వాహనం దొరకకపోయేసరికి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.

ప్లాంటేషన్ పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ప్లాంటేషన్ పనులను గురువారం ఎంపీడీవో పర్బన్న ఏపీవో సాయిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో సాయిలు మాట్లాడుతూ తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం రోజు వెయ్యి మొక్కలు నాటినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కల నాటడం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులను సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు

భారతీయ విద్యార్థి మోర్చ నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఫీజులు కట్టలేదని విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దని భారతీయ విద్యార్థి మోర్చా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అయిపోయిన విద్యార్థులకు దోస్త్,ఇంజనీరింగ్, నీట్ ఇతర ఉన్నత చదువుల కోసం ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను స్కాలర్షిప్ రాలేదని ఫీజులు కట్టలేదని ఎట్టి పరిస్థితుల్లో వారి సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ నాయకులు అర్బాస్ ఖాన్, ప్రసన్న కుమార్, రాహుల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి చేసేందుకే ఈతవనం



ఈతమొక్కలు నాటుతున్న ఎక్సైజ్ అధికారులు

- ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ సీఐ

నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో అబ్కారీ సీఐ మధుసూదన్ రావు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్ గ్రామ గౌడ కులస్తులతో కలిసి 300 ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అబ్కారీ సిఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ మాందాపూర్ గ్రామంలో లో 300 ఈత మొక్కలు, ఇస్సానగర్ గ్రామంలో 300 ఈత మొక్కలు నాటడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని గీతవృత్తిని మరింత అభివృద్ధి చేసేందుకే ఈత వనాలను, గ్రామ గ్రామాన ఈత చెట్లు నాటించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు నారాగౌడ్, కిష్టా గౌడ్, వెంకట్ స్వామి గౌడ్, సర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్,వెంకట్ గౌడ్, దయానంద్ గౌడ్, సాయి కుమార్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్

వవతెలంగాణ-జుక్కల్



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

జుక్కల్ మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో ఎంపివో, పీఎస్ఎస్, ఏపీవో, ఈసీ, టీఏ సీనీయర్ మెట్స్ లతో వారాంతపు సమావేశం నిర్వహించి తేదీ జూలై 21తేది లోగా పిట్టింగ్ ప్లాన్‌టింగ్ పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ముప్పై గ్రామ పంచాయతీ గ్రామాలలో మనవనం కార్యక్రమం విజయవంతం చేసేందకు ప్రతి ఒక్క అధికారి తన వంతుగా గ్రామస్తులకు ఏకం చేసి వాటీ ఉపయోగాలు వివరించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో నాగరాజ్, ఏపీఎమ్ , ఈసీ స్వామీ, ఈజీఎస్ , జీపీ కార్యదర్శులు , టీఏ రవిందర్ , రమేష్, ఆశోక్, ఏఫ్ఏలు, పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్



ఉపాధ్యాయలకు సన్మానం

లింగంపేట్ మండలంలోని సూరాయపల్లి ఉచ్చతర పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గురువారం గ్రామం మాజీ సర్పంచ్ పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు శాలువాలు కత్తి మెమొంటోళ్లు అందజేసింది ఘనంగా సన్మానించారు. 12 సంవత్సరాలుగా సూరాయపల్లి పాఠశాలలో విధులు నిర్వహించి విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపా ధ్యాయులు మధుసూదన్‌తో పాటు నరేందర్ జ్యోతి సంధ్య రాజేశ్వరి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రత్యేక అధికారి పవన్ మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి కాంత్ రెడ్డి క్షేత్ర సహాయకులు కుమార్ గ్రామస్తుల తదితరులు ఉన్నారు.

'రుణమాఫీ' రైతు చేతికి అందాలి

- పాత బాకీల కింద జమకట్టొద్దు
- బ్యాంకర్లకు కలెక్టర్‌ల స్పష్టీకరణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి



నిజామాబాద్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



కామారెడ్డిలో మాట్లాడుతున్న కలెక్టర్

రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ఈ మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రుణమాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రుణమాఫీ పథకం కింద మొదటగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని, దీని వల్ల జిల్లాలో 44469 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని కలెక్టర్ తెలిపారు. మరో పక్షం రోజులలో లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ నిధులను అందజేయనుందని అన్నారు. రుణమాఫీ కింద ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులను నేరుగా రైతుల విత్ డ్రా చేసుకునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ నిధులను పాత బకాయిలు, ఇతర రుణాల కింద మినహాయించుకోకూడదని, ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల అధికారులకు తెలియజేయాలని సూచించారు. రుణమాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడాలని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంకేత్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.'"

అర్హులందరికీ రుణమాఫీ పూర్తి చేయాలి

కామారెడ్డి : అర్హులైన రైతులందరికీ పగడ్బందీగా రుణమాఫీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి రైతు రుణమాఫీపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కుటుంబం యూనిట్ గా తీసుకొని 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు పంటరుణాలు తీసుకున్న రైతులకు 3 విడుతల్లో గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ చేయడానికి చర్యలు చేపట్టిందని అన్నారు. మొదటి విడుతలో ఈ రోజు 1 లక్షా, ఆలోపు పంటరుణాలు మాఫీ చేసేందుకు బ్యాంకులకు, వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, మొదటి విడతగా జిల్లాలో 49541 మంది రైతులకు 235 కోట్ల 61 లక్షల రూపాయల రుణమాఫీ వర్తిస్తున్నందున ప్రతి బ్యాంకులో రుణమాఫీకి ప్రత్యేక నోడల్ అధికారిని నియమించుకొని ఎలాంటి సమస్య తలెత్తకుండా సంబంధిత రైతులకు మాఫీ అయ్యేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంట రుణాలకు మాత్రమే మాఫీ చేయాలని ఇతర రుణాలకు వర్తింపచేయరాదని బ్యాంకర్లను ఆదేశించారు. అర్హత ఉన్నవారికి ఎవరికైనా పంట రుణాల మాఫీ జరగకుంటే జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ 9966649838 నెంబర్‌ను సంప్రదించాలని రైతులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఎల్డిఎం రవికాంత్ అన్ని శాఖల బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కళాశాలను పరిశీలించిన ఆరోగ్య సిబ్బంది


కళాశాలను పరిశీలిస్తున్న ఆరోగ్య సిబ్బంది

నవతెలంగాణ-కోటగిరి

వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్సియల్ ప్రభుత్వ కళాశాలను, స్థానిక శ్రీ వేద ప్రైవేట్ పాఠశాలను గురువారం పరిశీలించారు. వంటగది, విద్యార్థులకు తయారు చేసిన ఆహార పదార్థాలు పరిశీలించి విద్యార్థులందరికి దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోబిన్, సూపర్ వైసర్ జ్యోతి, స్థానిక ఆరోగ్య కార్యకర్త శ్రీదేవి, ఆశ సంగీత, కళాశాల ఏఎన్ఎం సావిత్రి పాల్గొన్నారు.

పిఎంజేజేబీవై చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న బ్యాంక్ సిబ్బంది

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండలకేంద్రానికి చెందిన బోదాస్ పాపయ్య మరణించడంతో అతని భార్య బోదాస్ నడిపి రాజుకు ఏర్గట్ల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కరీముల్లా 2 లక్షల రూపాయల చెక్కును గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్బిఐలో సేవింగ్స్ ఖాతా కలిగి ఉండి, సంవత్సరానికి 436 రూపాయల ప్రీమియం చెల్లిస్తే,ఖాతాదారుడు మరణించినప్పుడు వారి కుటుంబానికి 2 లక్షల భీమా ఉంటుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సర్వీస్ మేనేజర్ ధర్మపురి,ఏరియా బీడీఎం శ్రీధర్, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు


మాక్లూర్: మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు


బాల్కొండలో..


పోతంగల్‌లో..

- **ఎస్పై మొహమ్మద్ యాసీర్ అరాఫత్**
- **విద్యార్థులకు అవగాహన**

నవతెలంగాణ-విలేకరి బృందం

బాల్కొండ: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై మొహమ్మద్ యాసీర్ అరాఫత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు, గంజాయిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరైనా గంజాయి అమ్మిన సేవించిన ఉపేక్షించేది లేదని, కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి అమ్మే వారి పట్ల పోలీసులకు తగిన సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జయవంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోతంగల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల యందు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కళాశాలలో ఆంటీ నార్కోటిక్ డ్రగ్స్ మత్తుమందు పదార్థాలపై గురువారం అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఎస్. ఐ. సందీప్ పోలీస్ సిబ్బందితో కలసి విద్యార్థిని, విద్యార్థులకు, మత్తు మందు పదార్థాల వలన సంభవించే దుష్పరిణామాల గురించి వివరించారు.

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వా పాఠశాలలో ఎస్‌హెచ్ఓ గంగాధర్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ అవగాహన గురువారం నిర్వహించారు. విద్యార్థులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయు కలిసి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ మాట్లాడుతూ.. గంజాయి, హెరాయిన్, కొకెన్ లాంటి మత్తు పదార్థాల వల్ల మానవ మనుగడకు తీరని నష్టం జరుగుతుందని, వాటివాడకం, రవాణా చేయడం, సాగు చేయడం వంటివి చేస్తే చట్ట వ్యతిరేకపరమైన శిక్షలు, అనార్థాలు వంటివి జరుగుతాయని తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు వనిత మాట్లాడుతూ.. యువతకు ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. ఏఎస్ఐ రమేష్ మాట్లాడుతూ.. విద్యాసంస్థల యాజమాన్యం కూడా తమ విద్యార్థులకు సరేయైన అవగాహనా కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో దూప్‌సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన సదస్సు పోలీసుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువత మత్తు పదార్థాలు వాడటం వల్ల అనర్థాలు జరుగుతాయని, ఆరోగ్యం చెడిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్: మండలకేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో ఎస్సై అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మత్తుపదార్థాలకు బానిస కావొద్దని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తూ మంచి భవిష్యత్తు దిశగా ముందడుగు వేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాబ్రి, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి మత్తు పదార్థాలతో మానవాళికి జరిగే నష్టాల గురించి వివరించారు. వాడకం, రవాణా, సాగు చేయడం వంటివి చేస్తే శిక్షలు, అనార్థాలు తప్పవని అన్నారు. వీటి జోలికి వెళ్తే ఆరోగ్యం పాడవడంతోపాటు జీవితాంతం జైల్లో ఉండాల్సి వస్తుందని హెచ్చరించారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శపాఠశాల కళాశాల, జక్రాన్ పల్లి లో , 'నిజామాబాద్ పోలీస్ శాఖ కమ్యూనిటీ పోలీసింగ్, జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు, 'సైబర్ నేరాలపై', 'గంజాయి, మత్తు పదార్థాలు' వాడకం నిరోధించడం, 'ట్రాఫిక్ నిబంధనల'పైన అవగాహన సదస్సు నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ సదస్సులో భాగంగా పాటలు, నాటకాలు, టెలిఫిలిమ్ ద్వారా అవగాహన కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, ఏఎస్ఐ సుశీల్ కుమార్, పోలీస్ కళా బృందం వారు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

జీపి కార్మికుల బకాయి వేతనాలు మంజూరు చేయాలి

- **ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతి**


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న జీపి కార్మికులు

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రావలసిన ఎనిమిది నెలల బకాయి వేతనాలను మంజూరు చేయాలంటూ జీపి కార్మికులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి గురువారం వినతిపత్రం సమర్పించి వారి గోడును వినిపించారు. 8 నెలల నుంచి జీతాలు లేకపోవడంతో తాము అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జీపి కార్మికులకు బకాయి వేతనాలు మంజూరు అయ్యేవిధంగా విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎడపల్లి మండల స్థాయి అధికారులు, తాజా మాజీ సర్పంచులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

అలీ సాగర్, గుత్ప లిఫ్ట్ కార్మికుల ధర్నా



రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న లిఫ్ట్ కార్మికులు

నవతెలంగాణ-నవీపేట్

అలి సాగర్, గుత్ప లిఫ్ట్ కార్మికులు వేతనాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కార్మికులకు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదని తమ సమస్యను జిల్లా అధికారులకు విన్నవించిన పరిష్కారం కావట్లేదని ధర్నా నిర్వహించారు. ఎనిమిది నెలల నుండి కార్మికుల పిఎఫ్ డబ్బులను చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్టులవద్ద విష సర్పాల నుండి ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తమకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి బకాయి వేతనాలను చెల్లించాలని లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తాహసిల్దార్ నారాయణ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, గణేష్, సందీప్, పవన్, రవి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని ఇసుక ట్రాక్టర్ పట్టివేత


పటుకున్న ఇసుక ట్రాక్టర్

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం అనుమతి పత్రాలు లేకుండా ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలిస్టేషన్‌కు తరలించామని ఎస్సై సందీప్ తెలిపారు. ట్రాక్టర్‌పై చర్యల కొరకు అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉందని తెలిపారు.

సమస్యలపై ధర్నాలు నిర్వహిస్తే నోటీసులా?


నోటీసు అందజేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్‌లో సమస్యలపై ధర్నాలు నిర్వహిస్తే నోటీసులు ఇవ్వడం ఉద్యమాలను అణిచివేయడమే అవుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. సమస్యల్లో భాగంగా కొన్ని రోజులుగా ఉద్యమాలు చేస్తున్న సిపిఎం నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తుందని, అందులో భాగంగానే పోలీసుల ద్వారా నోటీసులను ఇస్తున్నాని నూర్జహాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలీసులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబును ధర్నాలు నిర్వహించకూడదని నోటీసులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను, నిరసనలు, ధర్నాలు, ఉద్యమాల ద్వారానే ఏదైనా సాధించవచ్చు అన్నారు. అని అందులో భాగంగానే స్థానిక సమస్యలపై ధర్నాలు సమ్మెలు చేయడం జరుగుతుందని తెలిపారు. వీటివల్ల ప్రభుత్వం పరిష్కార దిశగా కృషి చేయాల్సింది పోయి అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తమ వంతుగా ప్రజా సమస్యలపై నిరసనలు, ఉద్యమాలు, ధర్నాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్ /ఎడపల్లి

బోధన్ నియోజకవర్గానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాలూర మండలంలోని సాలూరు రైతువేదికలో, బోధన మండలానికి చెందిన వారికి అప్నా ఫంక్షన్ హాల్‌లో ఆయన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, తహశీల్దార్ గంగాధర్, రమేష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండల కేంద్రంలోని మండలం ప్రజాపరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. మండలానికి సుమారు 60 షాదీ ముబారక్, గజలక్ష్మి చెక్కులు మంజూరు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధన్వాల్ సింగ్, ఎంపీడీవో శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రామ్మోహన్, ఉర్దూ అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు తాహెబ్ బిన్ హుందాన్, జెడ్పి తాజా మాజీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయాదవ్, ఎడపల్లి సహకార సంఘం అధ్యక్షులు పోల మల్కారెడ్డి, ఏఓ అధికారి సిద్ది రామేశ్వరరావు పాల్గొన్నారు.

హిందీ విభాగంలో ప్రకాష్‌కు డాక్టరేట్ ప్రదానం


దాక్టరేట్ అందుకుంటున్న పరిశోధక విద్యార్థి ప్రకాష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ హిందీ విభాగంలో పరిశోధక విద్యార్థి ప్రకాష్ కు (రిటైర్డ్) అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.ప్రవీణాబాయి పర్యవేక్షణలో "శతృఘ్న కుమార్ కే సాహిత్య మే బహుజన చేతనా కావిశ్లేషణాత్మక్ అధ్యాయన్ " అనే అంశంపై పరిశోధన జరిపారు. గురువారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్‌గా ప్రొఫెసర్. శ్యామ్ రావు రాథోడ్ ఇంగ్లీష్ అండ్ పారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ హైదరాబాద్ నుండి హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథం పై విస్తృతమైన సమీక్ష చేశారు. పరిశోధకుడు అన్ని ప్రశ్నలకు ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చినారు. విశ్వవిద్యాలయ అధికారులు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్డీ డిగ్రీకి ఆమోదం తెలిపారు. కార్యక్రమపంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ ఆరతి, పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ, కళల పీఠాధిపతి ప్రొఫెసర్ లావణ్య, హిందీ విభాగ అధిపతి డాక్టర్ ఎండి జమీల్ హైమద్, డాక్టర్ పార్వతి, డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ఖావి,డాక్టర్ గుల్ ఈ రానా, డాక్టర్ నాగరాజు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించండి

- **బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి వినతి**


మాట్లాడుతున్న పాఠశాల కమిటీ సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయల కొరత ఉండడంతో ప్రధానోపాధ్యాయునితోపాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ వేంపల్లి పాఠశాల కమిటీ సభ్యులు గురువారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో అదనంగా రెండు గదుల నిర్మాణం కోరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిని సైతం మర్యాదపూర్వకంగా కలిసి పాఠశాల ఆదనపు గదుల నిధుల నిర్మాణం కోరకు నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తోగరి రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, స్కూల్ కమిటీ సభ్యులు నరేష్, రాకేష్ యాదవ్, దినేష్ తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్‌కు నివాళులు

నవతెలంగాణ-బోధన్

సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జాతీయ నాయకులు రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రమాదవశాత్తు రైలు కింద పడి దుర్మరణం చెందారని, ఆయన మరణం తీరనిలోటని నాయకులు మల్లేష్ అన్నారు. ఈ సంధర్భంగ రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం బోధన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి, అరుణ, గంగామణి, లక్ష్మి పీ డీ ఎస్ యూ జిల్లా నాయకులు బి. చందు, ఐ యఫ్ టి యు నాయకులు బి.రాజు, శంకర్, నాగేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్

- **రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి**
- **పోస్టర్ ఆవిష్కరణ**


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఆటో, మోటార్ వర్కర్స్ నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈనెల 21న ఇల్లందులో జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎఫ్‌టియు) రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం అర్సపల్లి బైపాస్ రోడ్‌లో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు) నాయకులు ఎం.శివకుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో 25 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి సంక్షేమ బోర్డు లేకపోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లకు ఉరితాడుగా మారిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోటార్ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే పెనాల్టీలు, అక్రమ వసూళ్లు విచ్చలవిడిగా పెంచారని అన్నారు. దీంతో డ్రైవర్ల పరిస్థితి అగోమ్య గోచరంగా మారిందని అన్నారు. పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన టీఆర్ఎస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయలేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 21న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో జరగనున్నాయని తెలిపారు. దీనికి ఆటో, మోటార్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రసాద్, మోహన్, యూసుఫ్ జానీ హైమద్ ఖాన్ రాజు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడదనుండి కాపాడండి



నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలో కుక్కల స్వైర విహారం ఎక్కువైందని, హన దారులపై దాడికి దిగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు గురువారం గ్రామ కార్యదర్శి రాకేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం ఓ బాలుడి పై కుక్కలు దాడి చేయడంతో గాయాలపాలైనట్లు తెలిపారు. కుక్కలవల్ల రోడ్డుపై తిరగలేకపో తున్నామని వాపోయారు. కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు లక్ష్మి నారాయణ, రాజ్ మల్లయ్య, విజయ్ గౌడ్, అబ్బన్న, లక్ష్మన్, బెగరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ కార్మికులను ఆదుకోవాలి

- **జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి**

నవతెలంగాణ- నవీపేట్

అలీ సాగర్, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులకు బకాయి వేతనాలను చెల్లించి ఆదుకోవాలని జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. దశాబ్ద కాలంగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ రైతాంగానికి సేవలు అందిస్తున్న లిఫ్ట్ కార్మికులు నెలల తరబడి వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుటుంబ పోషణ, పిల్లల చదువులు భారమై తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు


వీసీలో పాల్గొన్న రైతులు, నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని రైతు వేదికలో రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని అధికారులతో కలిసి రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు లకు చెందినటువంటి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా కుటుంబానికి లక్ష లోపు వరకు ఉన్న పంట రుణాలు మాఫీని ఈరోజు ప్రారంభించి మిగతా లక్ష నుండి రెండు లక్షల వరకు ఉన్న పంట రుణాలను మరో మరో రెండు విడతల్లో ఆగస్టు 15 లోపు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా బాల్కొండ మండలానికి చెందిన 10 గ్రామాల రైతులకు గాను మొదటి విడతగా 678 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు విడుదల కానున్నట్లు తెలిపారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బాల్కొండకు చెందినటువంటి 10 గ్రామాల రైతులు, ఏఈఓ లు నిహారిక రేష్మ, సొసైటీ కార్యదర్శి మొహీద్ భాషా పాల్గొన్నారు.

పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ విశ్వవిద్యాలయ పరిధిలో పీజీ (ఇంటిగ్రేటెడ్) ఏపీఈ, ఐపిసిహెచ్, ఐఎంబిఏ, ఆరవ, ఎనిమిదవ, పదవ మరియు ఎల్ఎల్‌బి ఆరవ, ఎంబీఏ, ఎంసీఏ, ఒకటవ మూడవ ఐఎంబిఏ ఏడవ, తొమ్మిదవ సెమిస్టర్ రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షలు 3వ రోజు పరీక్షలను యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి గురువారం తనిఖీ చేశారు.

తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, న్యాయ కళాశాల లో జరిగిన పరీక్షకు ఉదయం 104 మంది విద్యార్థులకు 102 మంది విద్యార్థులు హాజరయ్యారు 02. మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 158 మంది విద్యార్థులకు 150 మంది విద్యార్థులు హాజరయ్యారని 08 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలియజేశారు.

బాధితుల ఆవేదన

నవతెలంగాణ-ఎడపల్లి



వర్షానికి కూలిన ఇల్లు

మండల కేంద్రానికి చెందిన బోయి బెల్లిడిగ లక్ష్మణ్ మూడో వార్డులో నివాసం ఉంటున్నాడు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి పెంకుటిల్లు కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో కురిసిన భారీ వర్షానికి పెంకుటిల్లు కూలిపోవడంతో.. మేల్కొన్న కుటుంబ బాధితులు వర్షంలోనే ఆరు బయటకు వెళ్లి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. కానీ ఆస్తి నష్టం భారీగా వాటిల్లిందని లక్ష్మణ్ తెలిపారు. రోజువారి కూలీ పని చేసేదాకా పొట్ట గడవని పరిస్థితిలో ఉన్న ఇల్లు కూలిపోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ ఇంటిని సందర్శించి నష్టపరిహారం సర్వేచేసి న్యాయం చేయాలని కోరుతున్నారు.

రైతన్నలను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

- రుణమాఫీ లాంచింగ్‌ను వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించిన రైతులు, నాయకులు

నవతెలంగాణ-విలేకరులు



ఎడపల్లి: మాట్లాడుతున్న నాయకులు



రెంజల్: సీఎం వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు, నాయకులు

రైతు వేదికల్లో రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించగా రైతు వేదికల్లో వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా రైతులు వీక్షించారు. అనంతరం సంబరాలు చేసుకున్నారు.

నిజామాబాద్‌రూరల్: ఎటువంటి షరతులు లేకుండా తెల్ల రేషన్ కార్డు లేకున్నా లక్ష రుణమాఫీ నేరుగా రైతుల అకౌంట్లో జమవుతున్నాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని గుండారం గ్రామం రైతు వేదికలో రూరల్ ఎమ్మెల్యే రుణమా ఫీ లాంచనంగా ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. నా ఇది ప్రజా ప్రభుత్వ మని రైతు ప్రభుత్వం అని ఇన్ని సంవత్సరాల చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద మొత్తం లో రుణమాఫీ చేయలేదని అన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల రుణం ఉన్న రైతులకు కూడ దశల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రుణ మాఫీని లాంచనంగా ప్రారంభించే దృశ్యాలను అధికారులు, మండల రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మండలంలో మొదటి విడతలోనే 1270 మంది రైతులకు పంట రుణమాఫీ జరగడంతో రైతులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్, ఏఈఓ లు రమేష్, సాయిరాం, పద్మ, లబ్ధి పొందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెంజల్ : తెలంగాణ ప్రభుత్వం రైతుల రుణమాఫీ మొదటి విడత లాంచింగ్ కార్యక్రమాన్ని గురువారం మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు మండల కేంద్రంలోని రైతు వేదికలో తిలకించారు. మొదటి విడతగా సుమారు 7 కోట్ల రూపాయలను విడుదల చేయగా రైతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి, బోధన్ శాసనసభ్యులు ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని వారు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు జి.సాయిరెడ్డి, సిహెచ్ రాములు, స్థానిక నాయకులు ధనుంజయ్, ఎమ్మెస్ రమేష్ కుమార్, శనిగరం సాయి రెడ్డి, జావీద్ ఉద్దీన్, మాజీ ఎంపీటీసీ కవిత, సింగిల్ విండో చైర్మన్ మొహీసుద్దిన్, గంగా గౌడ్, సాయిబాబా గౌడ్, హైమద్ చౌదరి, ఎమ్మెల్ రాజు, వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, ట్రాన్స్కో ఏఈ లక్ష్మీ నరసయ్య, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అజయ్, ప్రసాద్, గోపికృష్ణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండలంలో గ్రామ గ్రామాన రైతన్నలు. కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు లక్ష రూపాయల రుణమాఫీతో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు

ఎడపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపానగల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు సీఎం రేవంతరెడ్డి, బోధన్ శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి చిత్ర పటాలకు పాలా భిషేకం చేశారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. ఏకకాలంలో రెండు లక్షలఋణ మాఫీ, సియం చేయడం తో రైతులు హర్షం వ్యక్తం చెశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, ఎడపల్లి మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు,, అంగవట్నం ప్రమీల, బంజ కామప్ప, రాజ్ కుమార్, మజ్కూరి గంగాధర్, రత్నాకర్ రెడ్డి, నవీన్, బుడ్డ పోశెట్టి, శివ రాంప్రసాదరావు, రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లక్ష రుణమాఫీ కార్యక్రమాన్ని రైతులు గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకించారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటుచేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అంతకుముందు రైతు వేదిక ముందు లక్ష రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేస్తూ స్వీట్ తినిపించుకుని సంబరాలు నిర్వహించారు. మండలంలోని పడకల్ రైతు వేదిక వద్ద రైతులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిక అర్గుల్ సింగిల్ గంగారెడ్డి, కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, మునుపెల్లి మాజీ సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ సింగ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తొర్లికొండ శ్రీనివాస్, జక్రాన్‌పెల్లి మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కిషన్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతంగల్ : మండలంలోని రైతు వేదికలో రైతుల రుణ మాఫీ లక్ష రూపాలను రైతుల ఖాతాలలో జమ చేస్తున్న సందర్భంగా రైతులు, నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజ్‌లకు ధన్యవాదాలు తెలుపుతూ పాలభిషేకం చేశారు.

ఎడపల్లి : లక్ష రూపాయల రైతు రుణమాఫీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఎడపల్లి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, అధికారులు, నాయకులు తిలకించారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్, మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బంజకామప్ప, కాంగ్రెస్ యువ నాయకులు సయ్యద్ అశ్వక్, విద్యుత్ శాఖ అధికారులు రైతులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

డిచ్‌పల్లి : రైతు రుణమాఫీలో బాగంగా మొదటి విడతగా రూ.లక్ష రూపాయలలోపు నేరుగా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌కు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈసందర్భంగా సహకార సొసైటీ చైర్మన్లు చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, లు మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వమని, రాబోవు రోజుల్లో రైతులు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నో పథకాలను ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. అనంతరం టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, కిసాన్ కేత్ మండల అధ్యక్షులు ఎల్‌ఐసి గంగాధర్, సిఈఓలు తేజగౌడ్, ఉప్పల్ వాయి రతన్, తహసిల్దార్ వెంకట్రావు, వ్యవసాయ విస్తరణ అదికారులు ప్రకాష్ గౌడ్, శ్రీహరి, సతీష్, బోర్‌వేల్ రాజేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



తాజా మాజీ ఎంపీపీ దంపతులు కుంచాల విమల రాజును గురువారం సికింద్రా పూర్ గ్రామస్థాయి అధికారులు శాలువాతో సన్మానించారు. ఐదు సంవత్సరాలుగా సికింద్రా పూర్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సికింద్రా పూర్ ప్రత్యేక అధికారి ఏఈ సురేంద్ర వర్మ గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వికలాంగుల గ్రామ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని సోంపూర్ గ్రామంలో గురువారం వికలాంగుల హక్కుల జాతీయ ఐక్యవేదిక గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సదస్సు నిర్వహించి కొత్త గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా చిన్న గంగారం, గ్రామ కార్యదర్శిగా పవర్ హనుమంతురావు, గంగాధర్ పటేల్, ఉపాధ్యక్షురాలిగా సావిత్రి, కార్యదర్శిగా గంగాసాగర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు ఏ. షాల గంగాధర్, గైని రాములు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతి వికలాంగుడికి ఎలాంటి షరతులు లేకుండా నెలకు 6000 పెన్షన్ ఒకటవ తేదీన ఇవ్వాలని, సదరం క్యాంపులు ఎక్కడికక్కడ నిర్వహించి అందరికీ సర్టిఫికెట్లు, ప్రతి వికలాంగుడికి రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. వీటితోపాటు వికలాంగుడికి అంత్యోదయ కార్డు ద్వారా నెలకు 35 కిలోల బియ్యాన్ని ఇవ్వాలని, ఇండ్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇవ్వాలని, వికలాంగులందరికీ ఉచిత బస్సు పాస్, ఉచిత రైల్వే పాసులు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగంలో రిజర్వేషన్ కల్పించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక బోధన్, సాలూర మండల కార్యదర్శి సింగడి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు షేక్ నజీర్, పోతంగల్ మండల నాయకులు ఎర్రోళ్ల శంకర్, గాండ్ల విజయ్, నీలా తుకారం, శెట్టి సాయిలు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి కార్యక్రమాలను వినియోగించుకోవాలి : ఏపీఎం రవీందర్ రెడ్డి



మాట్లాడుతున్న ఏపీఎం రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మహిళా శక్తి కార్యక్రమాలు వినియోగించుకోవాలని ఐకెపి ఎపిఎం రవీందర్ రెడ్డిఅన్నారు. గురువారం మండల కేంద్రంలోని గురుడు కాపు సంఘంలో మండల కేంద్రంలోని ప్రగతి మహిళా గ్రామ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రామ సంఘం కార్యదర్శి 2023-24 ఆర్థిక సంవత్సరం లావాదేవీలను చదివి వినిపించారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ఎన్నుకొని గ్రామ సంఘం ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐకెపి ఎపిఎమ్ రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాలను వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పాడి గేదెలను, నాటు కోళ్లను పెంచుకొని అదనపు ఆదాయం చేకూర్చుకోవా లన్నారు. బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాలు వినియోగించుకుని ఆర్థిక అభివృద్ధిని చేపట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాములు దశరథ్ వీవోఏలు అన్ని సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చిత్తడిగా మారిన ప్రధాన రహదారి



ప్రధాన రహదారిపై నిలిచిన నీరు

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని కోటగిరి నుండి కొత్తపల్లి వెళ్లే ప్రధాన రహదారి చిత్తడిగా మారి చెరువును తలపిస్తుంది. అధికారులు వెంటనే స్పందించి నీటిని నిలువకుండా మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.

డిఈఓ వ్యాఖ్యలు సరికాదు

- డీటీఎఫ్

నవతెలంగాణ-ఆర్మూర్

డెమొక్రటిక్‌టీచర్స్ ఫెడరేషన్‌బాధ్యులపై డీఈవో ఆరోపణలు సరికాదని డీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా 1999 నుండి పనిచేస్తూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ఎత్తుచూపుతూ వాటి పరిష్కారంకోసం పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల బదిలీల పదోన్నతుల్లో జరిగిన అవినీతి అక్రమాలను ఎత్తిచూపుతూ వాటికి వ్యతిరేకంగా ఆనాడు ఉన్న ఏపీటీఎఫ్‌తో పాటు మరికొన్ని ఉపాధ్యాయ సంఘాలు చేసిన పోరాటం వల్లనే నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఉపాధ్యాయులతో పాటు ఉద్యోగులకు బదిలీలు పదోన్నతులు, కౌన్సిలింగ్ విధానం అమలు చేసి అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసిందని తెలిపారు. కౌన్సిలింగ్లో కూడా సీనియారిటీ జాబితాలను తారుమారు చేయడం, వేకెన్సీలో కొన్ని ముఖ్యమైన వేకెన్సీలు దాచిపెట్టడం, ఒకరు కోరుకున్న స్థానాలను మరొకరికి కేటాయించడం, పదోన్నతులలో సీనియర్లను వదిలి జూనియర్లకు కట్టబెట్టడం లాంటి అవకతవకలు కొనసాగుతున్న క్రమంలో కొంత అసౌకర్యం ఉన్నప్పటికీ వెబ్ కౌన్సిలింగ్ విధానం ముందుకు వస్తే అందరూ ఆహ్వానించారని తెలిపారు. అయితే ఈసారి జరిగిన వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియలో ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలలో అవకతవకలు, వెబ్ కౌన్సిలింగ్ తర్వాత ప్రభుత్వ ఉత్తర్వులను దాచిపెట్టి మోడీఫికేషన్ చేసి అవినీతికి విద్యాశాఖ అధికారి పాల్పడ్డాడని డిటిఎఫ్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆరోపించిందని పేర్కొన్నారు. జిల్లాలో జరిగిన వెబ్ కౌన్సిలింగ్లో అనేక అక్రమాలపై డి టి ఎఫ్ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు జిల్లాలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించాలని, వాటి నిగ్గు తేల్చాలని పేర్కొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి
- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామబాద్ సిటీ



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, హాస్టళ్లలో విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, మధ్యాహ్న భోజనం తయారు చేసే వారికి కూడా హెల్త్ చెక్ అప్ చేయించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులు ఒకరినుండి మరొకరికి సంక్రమించకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా యూనిట్లు గ్రౌండింగ్ అవుతున్నాయా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎంపిడిఓలు, మండల అధికారులతో పాటు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో వారానికోసారి సమావేశమై మండలాల్లోని అన్ని గ్రామాలలో పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించి రెండు రోజుల్లోపు నివేదికలు అందించాలని గడువు విధించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. చెరువులు, కాలువ గట్లపైనే కాకుండా ఇతర అనుకూల ప్రదేశాలను గుర్తిస్తూ పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పల్లె ప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, సంపద వనాలను సందర్శించి, ఎక్కడైనా లోటుపాట్లు నెలకొని ఉంటే, వాటిని సరిచేయాలని, అవసరమైన చోట మొక్కలు నాటించాలన్నారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్ కు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ చేపడితే, గ్రామ పంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండుమూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

గ్రూపుల వారీగా సంబరాలు

- ఒకరు రైతు వేదికలో.. మరొకరు పంక్షన్ హాల్లో సంబురాలు
- ఇలాగే వర్గాలు ఉంటే ఎలా?
- ప్రజల్లో ఆందోళన

నవతెలంగాణ-వర్ని



బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట రోజు రోజుకు దిగజారి పోతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు లక్ష రుణమాఫీ చేశారు. ఈసందర్భంగా గురువారం నాయకులు సంబరాలు చేసుకోగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు రెండు వర్గాలుగా ఏర్పడిన విషయం బట్టబయలైంది. దీంతో ప్రజలు ఇదేం తీరు అంటూ ప్రజలు, రైతులు ఆందోళన చెందారు. వర్ని మండల కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వద్ద ఓ వర్గం వారు బైకు ర్యాలీలతో రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కి జేజేలు కొడుతూ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. మరోవైపు రైతువేదికలోనూ సంబరాలు చేసుకున్నారు.

ఎవరి వైపు పోవాలో..

బాన్సువాడ నియోజకవర్గంలో అంతా కాంగ్రెస్ పార్టీ అయినా రైతువేదికలో కొందరు, ర్యాలీలో మరికొందరు పాల్గొని సంబరాలు జరుపుకోవడంతో రైతులు ఎటువైపు వెళ్ళాలో తెలియక తికమకపడ్డారు.

ఇలా అయితే రాబోయే రోజులలో ప్రజలు ఎవరితో ఉండాలి, ఎవరికి సమస్యలు తెలపాలి అనే అయోమయంలో పడ్డారు. ఊరుకో లీడర్, గ్రూప్ కో కార్యకర్త, ప్రజా ప్రతినిధులు ఎవరికి మొగ్గు చూపాలనో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. ఎక్కడ చూసిన వర్గాల ముచ్చట్లే.

ఎంఎడ్ రెండు, మూడవ సెమిస్టర్ బ్యాక్ లాగ్

- పరీక్షల ఫీజు తేదీ ప్రకటన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఎంఎడ్ రెండవ, మూడవ సెమిస్టర్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజు ఈనెల 26 లోపు చెల్లించాలని 100 రూపాయల అపరాధ రుసుంతో ఈనెల 31 వరకు చెల్లించ వచ్చుని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం. అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగిందని ప్రొఫెసర్ అరుణ తెలిపారు.